బిజినెస్

పెన్నార్ లాభాలు రెట్టింపు

హైదరాబాద్: విలువ ఆధారిత ఇంజనీరింగ్ ఉత్పత్తులు, పరిష్కారాలు అందిస్తున్న పెన్నార్ ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం(క్యూ3)లో ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. అంతక్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు రెండింతలై 97.19 శాతం వద్ధితో రూ.21.12 కోట్ల నికర లాభాలు సాధించింది. 2021-22 క్యూ3లో రూ.10.71 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఎబిటా 40.61 శాతం అధికమై రూ.66 కోట్లుగా ఉందని పెన్నార్ కార్పొరేట్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ కె.ఎం.సునీల్ తెలిపారు. కంపెనీ టర్నోవర్ 29.88 శాతం పెరిగి రూ.692.22 కోట్లను తాకిందని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ కాలంలో నికరలాభం రెండింతలకుపైగా పెరిగి 104.76 శాతం వద్ధితో రూ.51.58 కోట్లకు చేరుకుంది. ఇదే సమయంలో టర్నోవర్ 41.53 శాతం ఎగసి రూ.2,226 కోట్లకు పెరిగింది.

చౌక ధరలో ఇవి మోటార్ సైకిల్

- ఫ్యూర్ ఇవి వెల్లడి

హైదరాబాద్: భారతదేశంలో అత్యంత అందుబాటు ధరలో విద్యుత్ మోటర్ సైకిల్‌ను ఆవిష్కరించినట్లు ఫ్యూర్ ఇవి వెల్లడించింది. ఈకోడ్రిఫ్ట్ పేరుతో ఆవిష్కరించిన ఈ మోటార్ సైకిల్‌ను పలు రాష్ట్రాల్లో రూ. 99,999 నుంచి రూ.1,14,999 ధరతో అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ మోటార్‌సైకిల్ నలుపు, ఉదా, బ్లూ, ఎరుపు రంగుల్లో లభిస్తుందని తెలిపింది. ఎకోడ్రిఫ్ట్‌ను హైదరాబాద్‌లోని ఫ్యూర్ ఇవి యొక్క సాంకేతిక, తయారీ కేంద్రం వద్ద రూపొందించి, అభివద్ధి చేసినట్లు తెలిపింది. ఇది గంటకు గరిష్టంగా 75 కిలోమీటర్ల వేగంతో వెళ్తుందని పేర్కొంది. ఒక్క సారి ఛార్జింగ్‌తో 130 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని ఆ కంపెనీ వెల్లడించింది. ఈ డ్రైవ్ ట్రైన్‌లో ఎఐఎస్ 156 సర్టిఫైడ్ 3.0 కిలోవాట్ అవర్ బ్యాటరీ, స్మార్ట్ బిఎంఎస్‌తో ఉందని పేర్కొంది.

పిఎన్‌బి 'ఎంఎస్‌ఎంఇ మీట్'

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) హైదరాబాద్ లోని ఎఫ్‌టిసిసిఐలో ఎంఎస్ఎంఇ కస్టమర్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఎంఎస్ఎంఇలోని వివిధ విభాగా లకు చెందిన వ్యాపారస్తులకు మద్దతును ఇవ్వడానికి దీనిని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పిఎన్‌బి హైదరాబాద్ జోనల్ హెడ్ మహ్మద్ మక్సూద్ అలీ, సర్కిల్ హెడ్ ఎన్‌విఎస్ రెడ్డి, బ్యాంక్ అధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భార్ అభియన్ ఎంఎస్ఎంఇలకు మద్దతును ఇస్తుందని మక్సూద్ అలీ పేర్కొన్నారు. బ్యాంక్ ఎంఎస్ఎంఇలకు అందిస్తున్న పలు పథకాలను ఆయన వివరించారు. ఈ మీటింగ్‌కు 80 మంది ఎంఎస్ఎంఇ రుణ గ్రహీతలు హాజరయ్యారు. రూ.70 కోట్ల రుణాలకు గాను ప్రతిపాదనలు ఇచ్చారు. పలు పథకాల కింద రూ.40 కోట్ల ఎంఎస్ఎంఇ రుణాల జారీకి అనుమతించారు.

జీబ్రానిక్స్ స్మార్ట్‌వాచ్ ఆవిష్కరణ

చెన్నై : ప్రముఖ ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ జీబ్రానిక్స్ తన కంపెనీకి చెందిన తాజా స్మార్ట్‌వాచ్‌ను ఆవిష్కరించింది. ఈ జీబ్రానిక్స్ ఐకానిక్ అల్ట్రా స్మార్ట్‌వాచ్‌లో కొత్త ఫీచర్‌లను తీసుకొచ్చింది. స్మార్ట్ వాచ్ ఆవిష్కరణ కార్యక్రమంలో డైరెక్టర్ యష్ దొషి పాల్గొని మాట్లాడారు. వినియోగదారుల లైఫ్‌స్టైల్‌కు అనుగుణంగా తమ పరికరాలను ఆవిష్కరిస్తామని చెప్పారు. ఈ స్మార్ట్‌వాచ్ కూడా అలాంటిదేనని అన్నారు. ఈ స్మార్ట్ వాచ్ 1.78 ఇంచుల అమోల్డ్ డిస్‌ప్లేను కలిగి ఉన్నది. 2.5డి లామినేటెడ్ స్క్రీన్‌ను కలిగి ఉన్నది. ఇందులో 9 ఇన్‌బిల్ట్ అప్లికేషన్లు ఉంటాయి. వందకు పైగా కస్టమైజ్డ్ అప్లికేషన్లకు అవకాశం ఉంటుంది. అమెజాన్‌లో దీని ప్రారంభ ధర రూ. 3299 గా అందుబాటులో ఉన్నది.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాల దరఖాస్తు గడువు 15

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతితోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు ఉన్నది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఉషారాణి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఓసీలు రూ.200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాల కోసం www.tsmodelschools.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకు 34,644 దరఖాస్తులొచ్చాయని వివరించారు.

కేంద్ర రైతు వ్యతిరేక విధానాలపై

దేశవ్యాప్త ఉద్యమాలు

బడ్జెట్‌లో కేటాయింపుల్లో వివక్ష

- 9,10 తేదీల్లో ఆందోళనలు :ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్త సమరశీల ఉద్యమాలు చేపట్టాలని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజూ కృష్ణన్ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏఐకేఎస్ జాతీయ ఆఫీస్‌బేరర్ల సమావేశం జాతీయ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విజూకృష్ణన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేస్తామని చెప్పి అమలు చేయలేదని తెలిపారు. రైతుల ఆత్మహత్యల నివారణకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కి కేటాయించాల్సిన నిధులను పూర్తిగా తగ్గించేశారని చెప్పారు. ఫలితంగా మధ్య దళారీలు రైతుల నుండి కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు.

ఎరువుల సబ్సిడీని కుదిం చడంతో రైతాంగానికి, ఆహార భద్రతకు తీవ్ర ముప్పు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధిని చూపిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు కోత పెట్టారని విమర్శించారు. కనీసం వంద రోజులు పని కల్పించాలంటే రూ.2 లక్షల 25 వేల కోట్లు అవసరమవు తుందనీ, కానీ కేంద్ర ప్రభుత్వం గత ఏడాది కంటే నిధులు తగ్గించిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా ఫిబ్రవరి 9, 10 తేదీల్లో దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా, మండల కేంద్రా లు, గ్రామాల్లో కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం, దిష్టిబొమ్మల దగ్ధం, ప్రదర్శనలు, సభల రూపంలో నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐకేఎస్ అఖిల భారత కోశాధికారి కష్ణ ప్రసాద్, ఉపా ధ్యక్షులు విజయ కుమార్, అమల్ హల్దా, అమ్రరాం, ఎస్‌కె ప్రీజ, షణ్ముగం, బిప్లవ్ మజూందర్, ఇంద్రజిత్, సహాయ కార్యదర్శులు టి సాగర్, బాదల్ సరోజ్, వల్సన్ పనోలి, ముకుత్ సింగ్, రవీంద్రన్, డాక్టర్ అజిత్ నవలే, అవదేశ్ కుమార్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంటీలో ఎంపిక కాని అభ్యర్థులకు తిరిగి అవకాశం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు జరుగుతున్న రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పీఎంటీ పరీక్షలో ఎంపిక కాని అభ్యర్థులకు కోర్టు ఆదేశంతో మరోసారి టీఎస్ఎల్‌పీఆర్‌బీ అవకాశాన్ని కల్పించింది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మెన్ వీవీ శ్రీనివాసరావు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో నిర్వహించిన పీఎంటీ (ఫిజికల్ మెజర్‌మెంట్) పరీక్షలో బోర్డు నిర్దేశించిన ఎత్తు కంటే ఒక సెంటీమీటరు తక్కువ అయినా అభ్యర్థులను డిస్‌క్వాలిఫై చేశారు. దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా వీరికి అనుకూలంగా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఒక సెంటీమీటరు ఎత్తు తక్కువై పీఎంటీ పరీక్షలో ఎంపిక కాని అభ్యర్థులకు తిరిగి పీఎంటీ పరీక్ష నిర్వహిస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు. సెంటీ మీటరు తక్కువై ఎంపిక కాని అభ్యర్థులు ఈనెల 10 నుంచి 12వరకు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన దరఖాస్తు ఫారం టీఎస్ ఎల్‌పీఆర్‌బీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నింపి దరఖాస్తు చేసు కోవాలని ఆయన తెలిపారు. అడ్మిట్ కార్డులను డౌన్ లోడ్ చేసుకోవాలని చెప్పారు. వీరికి అంబర్ పేట్‌లోని సీపీఎల్ గ్రౌండ్స్‌లో, కొండాపూర్‌లోని 8వ బెటాలియన్ లో పీఎంటీ పరీక్షలను నిర్వహిస్తామనీ, తర్వాత పీఈటీ పరీక్షను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రేవంత్ తోడో యాత్ర చేస్తున్నారు

- మావోయిస్టులను సమర్థిస్తున్నారా.. :

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి క్రిమినల్ మాదిరిగా మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తే, రేవంత్ తోడో యాత్ర చేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా పర్యటనలో మాట్లాడిన భాష చూస్తే ఆయన ప్రస్టేషన్‌లో ఉన్నట్టు అనిపిస్తోందన్నారు. బుధవారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో తన ఉనికిని కాపాడుకునేందుకు మాట్లాడినట్టుగా ఉందన్నారు. మావోయిస్టులను రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. మావోయిస్టులపై కాంగ్రెస్ స్టాండ్ ఏమిటో తేల్చుకోవాలన్నారు. పేల్చేయడం, కూల్చేయడం అసాంఘిక శక్తులు మాట్లాడే మాటలన్నారు.

పీసీసీ అధ్యక్షుడిపై పీడీ యాక్ట్ పెట్టాలి
ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

ప్రగతి భవన్‌ను పేల్చాలన్న రేవంత్ వ్యాఖ్యలను నర్సంపేట్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీవ్రంగా ఖండిం చారు. రేవంత్ రెడ్డి మాటలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ఉన్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీనిని సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రగతి భవన్‌ను గ్రెనేడ్లతో పేల్చాలన్న రేవంత్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసి, జైల్లో పెట్టాలన్నారు. డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. మహాత్మాగాంధీ మూల సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ మార్చుకుందా అని ప్రశ్నించారు.

అసెంబ్లీని.. వారి ఎల్పీ ఆఫీస్‌గా మార్చేశారు
హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

గవర్నర్ ప్రసంగం మీద మంత్రి కేటీఆర్.. బడ్జెట్ మీద హరీశ్‌రావు రెండు మూడేసి గంటలు మాట్లాడారు తప్ప ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వలేదని, అసెంబ్లీని వారి ఎల్పీ ఆఫీస్‌గా మార్చేసి స్వైర విహారం చేశారని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మాఇంటి పేరు కస్తూరి.. మా ఇల్లంతా గబ్బిలాల వాసన అన్నట్టు ఉంది వీరితీరు అని ఎద్దేవా చేశారు. మంత్రి హరీశ్‌రావు ప్రసంగం అంతా అబద్ధాలతో నిండిపోయిందన్నారు. తాను అసెంబ్లీలో మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నానని, భూముల అమ్మకం ద్వారా రూ.13వేల కోట్లు వస్తాయనడం తప్పు.. రూ.25వేల కోట్లు కేంద్రం అసిస్టెన్స్ వస్తుందని పెట్టారు అదీ తప్పు.. జీఎస్టీ కాంపెన్సేషన్ ఒక అబద్ధం అని.. ఇలా 55 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో అక్రమంగా పెట్టి ప్రజలను వంచించే.. నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం
(ఆర్&బి) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
ఇ.-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎన్‌ఐటి షార్ట్ టెండర్ నోటీసు నెం.ఇఇ/ఆర్&బి/ఎండీసీఎల్/27/2022-23/ తేదీ:08-02-2023
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఆర్&బి రోడ్ల మరమ్మతు పనుల్లో భాగంగా రోడ్డు యొక్క మరమ్మతు పనులను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా రూ.3.86లక్షల అంచనా నిర్మాణ వ్యయంతో (జిసిబి) నిర్వహించేందుకు దిగువ సంతకందారు టెండర్లను ఆన్‌లైన్ విధానంలో ఆహ్వానిస్తున్నారు. బిడ్ యొక్క అప్లోడింగ్ ప్రక్రియ 08-02-2023 తేదీన ప్రారంభమవుతుంది మరియు 11-02-2023 తేదీన ముగింపబడుతుంది. పూర్తి వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ యొక్క మార్కెట్‌ప్లేస్ యొక్క వెబ్‌సైట్ www.tender. telangana.gov.in వద్ద సందర్శించగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్&బి)
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.
DIPR R.O.No.3459-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీరు (ఆర్&బి),
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004.
ఎన్ఐటి నెం.52/టి4/టిఎస్/ఎస్ఇహెచ్‌క్యూసి/క్రిమినల్ కోర్ట్స్/వాష్‌రూమ్స్/23, తేది:07-02-2023
హైదరాబాద్‌లో నాంపల్లిలోని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ కాంప్లెక్స్ భవనం యొక్క బయట పురుషులు మరియు స్త్రీలకు వాష్‌రూమ్స్ నిర్మాణం పనులను నిర్మాణ అంచనా వ్యయం (జిసిసి) రూ.18,31,359/-తో చేపట్టాల్సి ఉంటుంది. టెండర్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం 16-02-2023, మధ్యాహ్నం గం.1-30 వరకు, టెండర్ తెరవబడు తేదీ మరియు సమయం:16-02-2023, మధ్యాహ్నం గం.2-00, పూర్తి వివరాల కోసం దయచేసి 040-23232762పై సంప్రదించాలి లేదా ఇ-మెయిల్: serb_hqr@yahoo.co.in పూర్తి వివరాల కోసం దయచేసి https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌పై 09-02-2023 తేదీన మధ్యాహ్నం గం.1-00 నుంచి సంప్రదించవచ్చును.
DIPR R.O.No. 3450-DP/CL/ADVT/1/2022-23 సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్

తెలంగాణ ప్రభుత్వం
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్: సిద్దిపేట్ సర్కిల్
టెండర్ నోటీసు
టెండర్ స్పెసిఫికేషన్ నెంబర్ టి-29/22-23& టి-31/22-23కు సంబంధించి టెండర్ నోటీసు. సిద్దిపేట్ సర్కిల్ పరిధిలోని డిడిఆర్&& ఇతర ఎలక్ట్రికల్ & సివిల్ పనుల యొక్క మరమ్మతులకు సంబంధించి ఇ-టెండర్ యొక్క పొటిగింపునకు సంబంధించి టి-72, టి-75, టి-77/22-23 (ఓపెన్గా కన్వర్ట్ చేయబడింది) టి-83& టి-97/22-23 (పొడిగించబడింది) & టి-98& టి-99/2022-23 (కొత్త) ఎన్ఇఇ/ఓపి/సిద్దిపేట్ ద్వారా జారీ చేయబడింది. ఓపెన్ టెండర్ కోసం, బిడ్ యొక్క విక్రయం 09-02-2023 నుంచి ప్రారంభించబడును మరియు 20-02-2023, గం.17-00కు ముగిస్తుంది. బిడ్ యొక్క సమర్పణకు చివరి తేది:21-02-2023, గం.14-00 వరకు మరియు బిడ్లు తెరవబడు తేది& సమయం: 21-02-2023, గం.16-00, ఇ-టెండర్లు, బిడ్ డౌన్‌లోడింగ్ ప్రక్రియ 09-02-2023కు ప్రారంభమవుతుంది. బిడ్ డౌన్‌లోడింగ్ తేది:16-02-2023, గం.17-00కు ముగిస్తుంది. ఇ-టెండర్ యొక్క ప్రారంభం తేది:17-02-2023, గం.16-00, మరియు హార్డ్ కాపీల యొక్క సమర్పణకు చివరి తేది:17-02-2023, గం.14-00, టెండర్ యొక్క వివరాలను www.tssouthernpower.com మరియు http://tender.telangana.gov.in వెబ్‌సైట్లపై పరిశీలించవచ్చును. ఫోన్:7382943946.
సం/-సూపరింటెండింగ్ ఇంజినీర్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్, సిద్దిపేట్ సర్కిల్.
DIPR R.O.No.12310-PP/CL/ADVT/1/2022-23

ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Edelweiss Ideas create, values protect
రిజిస్టర్డ్ కార్యాలయం: టవర్-3, వింగ్'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (వెస్ట్), ముంబయి-400 070.
ప్రాంతీయ కార్యాలయం చిరునామా: నెం.7-1-24/అర్బీ/101 నుంచి 04, 4వ అంతస్తు, రొక్సానా టవర్స్, బి-బ్లాక్, గ్రీన్‌ల్యాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్- 500 016.
స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) SARFAESI ACT, 2002
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి తనకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్,2002 (ఆర్డర్ 3 ఆఫ్ 2002) ద్వారా సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేయుచున్నారు.సెక్షన్ 13(12) మరియు రూల్ 3, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోబడి దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు దిగువ పేర్కొన్న బకాయిపడ్డ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసును జారీ చేశారు. సదరు నోటీసులో రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీ, కాస్ట్స్, ఇతర వ్యయాలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేసి ఉన్నారు. సదరు రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా మరోసారి రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి లాంఛనప్రాయంగా దిగువపేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తులను బకాయిదారులు రుణాలను తిరిగి చెల్లించని కారణంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) తోపాటు చదవగల రూల్8 ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల్లో తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సాధారణ ప్రజానీకానికి హెచ్చరించదమేమనగా దిగువ సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించరాదు. దీనికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా అవి ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయి. రుణగ్రహీత నుంచి బకాయి ఉన్న వడ్డీ,ఇతర చార్జీలు, వ్యయాలతోపాటు సంబంధిత తేదీల్లో రాబట్టే అధికారం అధీకృత అధికారికి ఉన్నది.
రుణగ్రహీతల వివరాలు, సహరుణగ్రహీతలు మరియు హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి ఉన్న మొత్తం, డిమాండ్ నోటీసు పంపిన తేదీ, సెక్షన్ 13(2) క్లెయిం చేసిన మొత్తం మరియు స్వాధీనత తేదీ తదితర వివరాలు :
6. రుణగ్రహీత పేరు మరియు చిరునామా, సహరుణగ్రహీత, హామీదారుడు యొక్క లోన్ అకౌంట్ నెంబర్ మరియు రుణం మొత్తం 1. భుక్యా శ్రీను (రుణగ్రహీత) 2. జ్యోతి భుక్యా (సహ రుణగ్రహీత) తోగారు శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత) ప్లాట్ నెం.57, మొదటి అంతస్తు, బంగారు పోచమ్మ టెంపుల్ దగ్గర, గాయత్రీ నగర్, గండిమైసమ్మ, హైదరాబాద్-500055.
ఎల్ఎఎన్ నెం. ఎల్‌హెచ్‌వైడిఎస్‌టిహెచ్0000092444& ఎల్‌హెచ్‌వైడిఎస్‌టిఎల్0000092448
రుణం అగ్రిమెంట్ తేది: 28, డిసెంబర్,2021
రుణం పొందిన మొత్తం: రూ.32,45,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే) & రూ.2,10,000/- (రూపాయలు రెండు లక్షల పదివేలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది: 22-11-2022 బకాయి ఉన్న మొత్తం: రూ.34,15,473.41/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల పదిహేను వేల నాలుగు వందల డెబ్బై మూడు మరియు నలభై ఒకటి పైసలు మాత్రమే) రూ.2,21,272.69/- (రూపాయలు రెండు లక్షల ఇరవై ఒకటి వేల రెండు వందల డెబ్బై రెండు మరియు అరవై తొమ్మిది పైసలు మాత్రమే) స్వాధీనం చేసుకున్న తేది: 07-02-2023
సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు : ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.జి-4, గ్రౌండ్ ఫ్లోర్, గాయత్రీ మెడోస్, ఫేజ్-2, దీని యొక్క ఫ్లింత్ ఏరియా 1,160చ.అ. ఆర్సీసీ (కామన్ ఏరియాతో కలుపుకొని) కారు పార్కింగ్ ఏరియా 70.0చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 25.0చ.గ. (పూర్తి విస్తీర్ణం 696.0చ.గ.) ఫ్లాట్ నెంబర్లు 29,30,31, 32, సర్వే నెం.56, బహదూర్‌పూర్ గ్రామం, దుండిగల్, హైదరాబాద్-500 043. ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టుస్క్రై, దక్షిణం: ఫ్లాట్ నెం.జి-5, తూర్పు: ఓపెన్ టు స్క్రై, పడమర: 6' కారిడార్. ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: 20'వెడల్పు రోడ్డు, దక్షిణం: 30'వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెంబర్లు 28 & 33, పడమర: పొరుగువారి స్థలం.
తేదీ:09-02-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

PUBLIC NOTICE FOR LOST SHARE CERTIFICATES
I KIRAN SHYAM KAMATH, the only legal heir of Late PRAMILA NANDA who was the sole holder of the undermentioned Equity Shares, inform that the Original Certificate(s) of the undermentioned Equity Shares have been lost/ misplaced.

Sl. No	Company	Number of Shares	Share Distinctive Nos.	Certificate No.	Folio No.
1	Hindustan Unilever Limited	2560	1147270211 to 1147272770	5259387	HLL2931354
2	Larsen & Toubro Limited	303	9872258 to 9872560	165669	P26340
		303	146447666 to 146447968	294905	
		606	583962661 to 583963266	404667	
		606	623780326 to 623780931	489937	
		527	9953343 to 9953869	167335	P79855
		527	146501623 to 146502149	295991	
		1054	584041074 to 584042127	405562	
		1054	623835651 to 623836704	490660	
3	Ultra Tech Cement Limited	422	37957021 to 37957442	166375	P79855
		242	37892483 to 37892724	164767	P26340

If found, please Contact: +91-73308 87167 and / or send Email to: kiranshyamkamath@gmail.com

Nagarjuna Fertilizers and Chemicals Limited
Nagarjuna Hills, Hyderabad - 500 082. Website: www.nagarjunafertilizers.com
CIN: L24129TG2006PLC076238
31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం/ తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్					కన్సాలిడేటెడ్				
	ముగిసిన త్రైమాసికానికి		ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సం॥	ముగిసిన త్రైమాసికానికి		ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సం॥
	31-12-2022	31-12-2021	31-12-2022	31-12-2021	31-03-2022	31-12-2022	31-12-2021	31-12-2022	31-12-2021	31-03-2022
	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	1,24,686.83	57,628.23	4,82,748.08	1,91,882.57	2,72,265.16	1,24,686.83